# గుండెల్లో గుమ్మడి పువ్వులు

కుమారి కె. మృదుల

సీతమ్మ అసలెప్పుడో పెళ్ళికూతుర వాల్సింది. కాని కాలేదు- అదృష్టం.

సీత తండ్రి- రాజారావు- మంచి స్థితిపరుడు. అంతకంటే స్థిరమైన ఉద్యోగం. రెండుకాదు- మూడు చేతులా సంపాదిస్తున్నాడు... బాంకులో డిపాజిట్ మీదే బోలెడంత డబ్బు! అందుకే సీత 2వ క్లాసులోకి రాగానే పాతికవేలు 'సీతపెళ్ళికి' బాంకులో వేసి అట్టే పెట్టాడు. సీత పదో క్లాసులోకి రాగానే అల్లుడెవర్రా అని వేట ఆరంభించాడు, 10వ క్లాసు పాసయిందో లేదో! పెళ్ళిచూపుల్లు ఏర్పాటయినాయి. ఆ వేళ తోటి వాళ్లు- ఎందరో దురదృష్టవంతులైన ఆడపిల్లల తల్లిదండ్రులు- సీత తండ్రి తాపత్రయాన్ని చూసీ విసీ, ముక్కుమీద వేలేసుకున్నారు. కొందరు- నోరెళ్ళబెట్టి చూశారు ఆ పెళ్ళి చూపులు జరుగుతుంటే. అవి పెళ్ళిచూపులు కావు; చిన్నఎత్తు పెళ్ళిలాగే జరిగింది. ఎందరో బంధు వర్గం!— అంతా పిచ్చేశారు.

తలోకరకం కోణం నుంచీ కాబోయే పెళ్ళికొడుకును వెయ్యికళ్ళతో పరిశీలనగా చూశారు.

ఒకాయన మరీను... పెళ్ళికొడుకు తలదగ్గరతలబెట్టి మరీ చూశాడు సిగరెట్ వాసనన్నా తగల్లేదట! ఆమాట వేనోళ్ళ ఉగ్గడించి చెప్పాడందరికీ!

మరొకాయన దగ్గర కూర్చుని ప్రశ్నల మీద ప్రశ్నలేసి— ఇంటలిజెన్సు కోషంట్'— 80 శాతము వచ్చిందని లెక్కవేసి చెప్పాడు— అడిగిన వాళ్ళకి అడగని వాళ్ళకీ కూడా...

మొత్తానికి పెళ్ళికొడుకుని పాస్ చేశారు.

పెళ్ళికూతురూ పాసయింది.

20వేలదాకా ఒంటి మీద సొమ్ము— 30 వేలదాకా కట్నం.

ఒక్కగానొక్క కూతురూ; ఒక్కడే బావమరిదీ. సీతమ్మ వరకూ సీతమ్మ- కుందనపు బొమ్మ- మెళ్లో కాసుల పేరు- మేని చాయలో కలిసి మెలిసి మెరసి పోయిందా కాసేపూ...

ఒక్క- పెళ్ళి కొడుకు తండ్రిమాత్రం ఓ వారం రోజుల్లో కబురు చేస్తామని సెలవు తీసుకు వెళ్ళిపోయాడు- సపరి వారంగా.

వారం అయింది.

ఏ కబురూ రాలేదు.

రెండు వారలయింది

ఆ ఇంటి మీద కాకి కూడా ఈఇంటి మీదికొచ్చి వాలలేదు.



ఈ ఇంటి మీది నుంచి ఏ కాకీ బయలుదేరి వెళ్ళి- ఏ కబురూ అడిగి తెలుసుకోలేదు.

వారు వస్తారని వీరూ... వీరు వస్తారేమోనని వారూ— ఎక్కడి వారక్కడే- వుండి పోయారు. అంతకంటె పెద్ద కారణం కానులకే మన్నా తెలుసునేమో గాని, మానవ మాత్రులకేం తెలియదు. "మంచి సంబంధమే... కుర్రావాడికి స్టేట్ బాంకులో ఉద్యోగం. కాస్త వెనకా ముందూ వున్న వాళ్ళే. అందువల్ల వారంరోజుల్లో కబురు చేస్తానన్న పెద్ద మనిషి— మళ్ళా ఏకబురూ చెయ్యలేదు" అనుకునే వాడు రాజారావు— స్టేట్ బాంకు రోడ్డున వెళ్ళినప్పుడల్లా...

"వాళ్ళు రాకపోతే ఏం పోయె! తనే వెళ్ళికనుక్కోని రాగూడదూ! ఆడపిల్లను కన్న వాళ్ళం; బెట్టుపోతే ఎల్లా...చెపితే వినేరకమా! ఏమన్నానా!" అనుకునేది- సీత తల్లి రాధమ్మ... సీత కూడా...

ఏ పెళ్ళి మేళమో ఎదురొచ్చినప్పుడో- ఏ పెళ్ళి శుభలేఖో ఎదురొచ్చినప్పుడో

ఓ సారి ఆపెళ్ళి చూపుల హంగామా గుర్తు చేసుకునేది.

కాసేపాగుండెల్లో గుబులు గుబులుగా వుండేది...

తర్వాత మళ్ళా కలలాగ కరిగిపోయే దంతా!

మొత్తానికి సీతమ్మ మళ్ళీ కాలేజీలో చేరింది.

బుద్ధిగా స్నేహితురాళ్ళందరితో— సినిమాలకెళ్ళింది.

ఎప్పుడన్నా... ఒకసారి- నెలకో మూణ్ణెల్లకో ఓసారి— కాలేజికి వెళ్తూంటేనో- "దుర్గా మాచింగ్ సెంటర్" దరిదాపుల్లోనో- ఆ పెళ్ళికొడుకే- ఏ మోటార్ సైకిల్ మీదో వెళ్తూ... ఎదురు పడే వాడు. తన దోవన వెళ్ళి పోయే వాడే- కానీ- సీత సుతిమెత్తని గుండెలు మాత్రం- అతిమెత్తగా మారాం చేసేవి. కాని అంతలో- చెలికత్తెల ఊసులాటలో కొత్త మెరుపులు మొదలయ్యేవి.

"అసలే పెద్దబజారు. అందులో వచ్చేకారూ; పోయేకారూ! తప్పుకుపోవటమేగాని- తమాయిస్తూ నుంచుంటామా ఏం" అనుకునేది అప్పట్లో...

తండ్రి రాజారావు అసలు సీత పెళ్లి మాట ఎత్తటమే మానేశాడింట్లో...

తను వేరే మాట ఎత్తటమెందుకూ? ఆ పని రోజూ తల్లి రాధమ్మ చేస్తూనే వుంది.

అతడి ధీమా అంతా ఒక్కటే...

రోజు రోజుకూ అన్ని ధరలలాగే "వరుని కట్నం" కూడా పెరుగుతోంది.

నిజమే...

నెల నెలకీ సీత కూడా లిల్లీ మొక్కలాగే వెల్లి విరిసి పోతోంది.

అదీ నిజమే.

అయినా బాంకులో వడ్డీ ఏడాదికేడాదికీ పెరుగుతోంది-

మునిగి పోయిందేముందీ!!

రోజు రోజుకూ ధీమా ఎల్లా పెరుగుతోందో- లోలోన దిగులూ పెరుగుతోంది.

"ఇప్పుడమ్మాయి ఇంటర్ లో

కొచ్చింది. గ్రాడ్యుయేటన్నా కావాలి మరి..."

"ఇప్పుడమ్మాయి ఫస్ట్ ఇయర్. బి.ఏ యం.ఏ వాడన్నా కావాలి."

ఆలోచనలల్లా పరుగులు తీశాయి మెరుగులు దిద్దు కుంటున్నాయి. ఆఫీసు లోనూ స్నేహితుల మాటల్లోనూ. బహి రంగమూ అవుతున్నాయి.

సీత అంతలోనే బి.యే. పాసవనే అయింది- ఏదో మంచి మార్కులతోనే

వెంటనే ఆరంభమయింది- పెళ్లి కొడుకుల వేట!!-

జ్యోతిష శాస్త్రజ్ఞులతో చర్చ...!!

ఉదయం లేవగానే - "అదిగో అక్కడో సంబంధం వుందని" వార్త!

ఉరుకుల మీదా- పరుగుల మీదా వెళ్ళటం-

"మొన్ననేమా వాడికి తాంబూలాలు పుచ్చుకున్నామండీ"

వీధి అరుగు మీదే శుభవార్త...

వెను దిరిగిన కాళ్ళీడ్పు...

సాధారణంగా అదొక దినచర్య- చాలిపోతే ప్రతివార చర్య...

ఆదివారాలు రాజారావుకి కాకుండా పోయాయి

అల్లాగే పండుగలూ- పబ్బాలూ కూడా!

ఆ తండ్రి అవస్థ చూస్తుంటే- అతల్లి ఎల్లాగుందో గాని- సీతకి మాత్రం 'అంతా తన వల్లే గదా!' అనిపించ సాగింది

"ఆ వేళ- ఆ పెళ్ళే జరిగివుంటే- ఇవ్వాళ ఈ అవస్థ కవకాశం వుండేది కాదుగదా" అనిపించేది.

సరిగ్గా అల్లా అనుకున్ననాడల్లా- 'ఆ స్టేట్ బాంక్ పెళ్ళి కొడుకే' ఎదుర య్యేవాడు... అతన్ని చూసీ చూడకుం డానే...సుర సుర లాడిపోయేది సీత మనసు కొరకొర కొర లాడిపోయేవి సీతచూపులు అతనూ-అతని మోటారు సైకిలూ! వెధవ పెట్రోలు ఇంకా ధర పెరిగి మండిపోతే బాగుండును.." అను కునేది మనసులో మరి కొంత కాలానికి ఏ మోటారు సైకిలు చూసినా అదేకొర కొర అదే వ్యధా... అంతలో -ఒక నాడు అమాంతం ఒక మంచి సంబంధం వచ్చింది కుర్రవాడు బి హెచ్.ఇ.ఎల్ లో ఉద్యోగం - వేరే ఆస్తి వుండీ లేకుండా వుంది. చింత పిక్క లాంటి కుర్రవాడు

సీతకు తగ్గ ఎత్తు ...రాధమ్మకంటికి నవమన్మధుడు ..

చుట్ట పక్కాలూ—— చుట్టుపక్కల వారూ —— మూలిగ చెట్టెక్కించేశారు రాజారావుని,

"ముత్యానికి పట్టాపయ్యా చెట్టంత అల్లుణ్ణి" అన్నారంతా—— ముక్త కంఠంగా

"ఒకరి జాతకంతో ఒకరి జాతకం పోటీ పడి పోయింద" న్నాడు దైవ జ్ఞుడు.

"పిల్లాడంటే ఇల్లా వుండాల" న్నారు పిల్ల తరపునవారు.

"కట్నం కాస్త ఎక్కువే! అయితే ఏం!" అన్నాడు .రాజారావు

"కట్నం సంగతి సరే! వేరే ఆడ

బిడ్డల లాంఛనాలంటారు...... వొప్పు కోకండి-- పానకపు బిందెలుకూడా ఆ కష్టంలోనే!" అన్నది రాధమ్మ రహస్యంగా రాజారావుతో.

"సరే" నని వెళ్ళాడు రాజారావు.

స్టీలు పానకపు బిందెలకు పప్పులు తిరిగి వచ్చాడు-రహస్యంగానే

పెళ్ళి దివ్యంగా జరిగి పోయింది.

అప్పగింతల సమయంలో పెళ్ళి కూతురు చేతులు పాలల్లో ముంచి మరీ అప్పగించకుండా- పెళ్ళికూతురి చేతులే పాలుగారిపోయాయి. తర్వాత శుభ కార్యమూ జరిగిపోయింది.

ఆ రాత్రంతా—

అగాధాల్లాంటి ఆ గుండెలు రెండూ ఎగిసి ఎగిసి పోయాయి.

మురిసి వెల్లి విరిశాయి.

మంచి గుమ్మడి పాదుల్లాగా అలము కున్నాయి, అల్లుకున్నాయి.

పెళ్ళిలో వీరు వారినన్నదిలేదు:వారు వీరినన్నదీ లేదు.

అందుకు మరింత సంతోషించాడు రాజారావు.

ముచ్చటగా మూణ్నిద్రలు అయి పోయాయి. అక్కడా-ఇక్కడా కూడా

"ఇక సెలవు లేదు. రేపుప్రయాణం! వెళ్ళక తప్పదంటే తప్పద"న్నాడు పెళ్ళికొడుకు.

కూతుర్నీ అల్లుణ్ణీ స్టేషన్‌కి పంపటానికి ఒక కొత్త కారే ఎరువు తెచ్చాడు రాజారావు....

మరునాడే ప్రయాణం....

ఆ ఉదయం నుంచీ- ఇంటి నిండా సీత స్నేహితురాళ్లే ఎక్కడ చూసినా!

"ఇక మమ్మల్ని మరిచే పోతావు కాబోలు" అంది చిట్టెమ్మ.

"ఒచ్చే ఏటికి ఓలొలాలూ హాయి తెలుసా?" అందో కొంటె కోణంగి.

"మళ్ళి ఎప్పుడు వస్తావే" బావురు మన్నది సత్యభామ

"ప్రయాణం అవండి— అట్టే టైం లేదు" అంటూ అరిచాడు విద్యుత్కుడు

సామాన్లతో బాటు కొబ్బరి చిప్పలూ పసుపు మూటలూ ఎక్కాయి కారులో. కారు బయలుదేరింది ఫస్టు గేరులో.

దారి పొడుగునా ఎన్నెన్నో పూవుల తోరణాలు....

కారులో పులకల మొలకెత్తుతున్న అపరి పక్వపు ఆనంద సందోహాలు ఎదురుగా....

ఆనాటి మోటారు సైకిల్ పెళ్ళి కొడుకుదే-ఏడు కట్ల సవారీ. మేళతాళాలతో....—

ఎవరో అనుకుంటున్నారు— కారు పక్కగా వెళ్తూ!

"మరీ రాష్ డ్రైవింగ్ లేవయ్యా! ఏక్సిడెంట్ అయిందంటే అవదూ..."

హుషారైన కుర్రాడ్లే! పెళ్ళయి ఏడాది కాలేదు! పాపం ఆ పిల్ల సంగతే మిటో తెలియదుగానీ....!"

గేరు మార్చి- కారు ముందు కెళ్ళి పోయింది.

కాని ఆ మేళం....సీత గుండెల్లో మారు మ్రోగుతూనే వుంది....

కారు స్పీడందుకున్న కొద్దీ-సీత గుండె దడదడ లాడి పోయింది.

కళ్ళు చెమ్మగిల్లి బైర్లు కమ్మాయి పక్కనే వున్న పెళ్లి కొడుకు వొళ్లోవాలి పోయింది సీత-గుండె దడ సర్దుకునే దాకా

ఏం?శవమంటే నీకు భయమా?” అన్నాడు జాలి పడుతూ- సీత - బిక్క మొహాన్ని పైకెత్తి చూస్తూ భర్త

“మరే” అన్నట్లు తల ఊపింది సీత తన మంగళ సూత్రాన్ని కళ్ళ కద్దుకుంటూ- తప్పిపోయిన కన్యారక్షరాత్రిని తల్చుకుంటూ. కారు స్టేషన్‌కు చేరుకుంది.

దిగులుతో పొగిలిపోతున్న సీత దగ్గర చేరాడు కొత్త పెళ్లి కొడుకు. నెమ్మదిగా ఆప్యాయంగా అడిగిచూశాడు.

“ఏం? వొంట్లో బాగాలేదా?”

“బాగానే వుంది..”

“మరి మనసులో దిగులుగావుందా?”

“లేదు”

“పోనీ ఇంటికి వెళ్ళిపోదామా? రెండు రోజులాగి వెళ్ళవచ్చు.”

“అల్లాగే”

సీత మొహంలో గుమ్మడి పువ్వంత కళ సంతరించుకుందా క్షణంలో.

మనసెరిగిన భర్త! మగువ కంత కంటే సంతోషం ఏముంది గనక

వెళ్లిన కారులోనే- నూతన వధూవరులు తిరిగి వచ్చారింటికి.

ఆనందం ఆపుకోలేక రాజారావు ఆ పూట పూర్తిగా సెలవు పెట్టేశాడు,

మరునాడు పేపర్లో పెద్దక్షరాలలో వార్త!

“హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు పెద్ద ప్రమాదం!!..

## స్పూటానిక్

క్రిష్ణశాస్త్రి హృదయాన్ని
శ్రీశ్రీ నెత్తురులో ముంచి
చెలం కలంతో
తిలక్ అక్షరాలను
నీ గళంతో పలికించు.

శవాలు సైతం
శివమెత్తి నాట్యం చేస్తాయి.
కాకుల అరుపుల్లో
కోకిల పిలుపులు కలిసి
పడమరన సూర్యోదయమవుతుంది
సూర్యుడిలో వెన్నెల కాస్తుంది.

ఆదిభట్ల రామప్రసాద్

ఖాజీపేటకు చేరకుండానే - బండి రైలు పట్టాలు తప్పి.....--”

వేలాది దణ్ణాలు పెట్టుకున్నారు ఇరు వాగుల పెళ్ళివారూ....

వేలాది వేల దణ్ణాలే గాదు మొక్కో మంగళ సూత్రం కదిలినా అదిరి పడి పోయింది సీత ఆ వేళంతా.

ఆ రాత్రిగ్గానీ వెన్నెల రాలేదు.
సరసాలు సాగలేదు.
మరో వారానికి గ్గాని
మళ్ళీ రైళ్లు కదల్లేదు.
ఆ వారం రోజులూ
పాత పాత జ్ఞాపకాలన్నీ చేతనయి నంతవరకూ చెరిపేసుకుంటూ- గుండెల్లో లేత గుమ్మడి పూలు పూస్తునేవున్నాయి

* * *